

# స్నేహ తోరణం

- ప్రఫుల్లచంద్ర

అవసరం పడిన వాళ్లంతా ఆ కుటుంబాన్ని ఆదర్శ కుటుంబం, మంచి కుటుంబం అని పొగిడి అవసరం తీరాక బరితెగించిన కుటుంబం, విచిత్ర కుటుంబం అని ఈసడిస్తారు.

కుటుంబ యజమాని శేఖర్ ఒక జాతీయ బ్యాంక్ మేనేజర్. ఆయన భార్య రాజేశ్వరి ప్రభుత్వ కాలేజీలో లెక్చరర్. వారి సంతానం రాశి, రాణి, రామ్.

రాశి ఇంటర్ చదువుతోంది. ఎంసెట్ రాసి మెడిసిన్ చదవాలని ఆ పిల్ల ఆశయం. ఆ విషయంలోనే తల్లికీ, కూతురికీ వివాదం.

మెడిసిన్‌లో సీటు దొరకటమే గగనం. దొరికాక చదవటమూ కష్టమే. యంబిబియస్ అయితే చాలదు. ఆపై యండీ చేస్తేనే గుర్తింపు. అయితే యండీలో సీటు దొరకడం అంత ఈజీ కాదు. ఆటంకాలు అధిగమించి యండీ చేసినా ఉద్యోగాలు దొరకడం లేదు. కార్పొరేట్ ఆస్పత్రిలో జూనియర్‌గా చేరితే జీతం పదివేలు దాటదు.

రాశి కూడా తనలాగే లెక్చరర్ అయితే పని భారం తక్కువ. టెన్షన్ ఉండదు. కావలసినన్ని సెలవులు. అందుకని యమ్మెస్సీ చదవమని కూతురుకి ఎంతగానో చెప్పింది రాజేశ్వరి.

"ఔనులే! రాణి, రామ్‌ల కోర్కెలు తీర్చడానికి నువ్వున్నావు, మీ ఆయన ఉన్నాడు! నాకెవరున్నారు?" అంటూ విసురుగా తన గదిలోకి వెళ్లిపోయింది రాశి.

గుండెల్లో గునపం దిగినట్లు విలవిల లాడిపోయింది రాజేశ్వరి.

పూల బాటమీద సాఫీగా సాగిపోతున్న సంసార రథం ఈమధ్య గతి తప్పింది.

అందుకు కారణం- తల్లి చనిపోగా తను రాశితో స్వగ్రామం వెళ్లడం అక్కడ రాశి ఒక ఆల్బమ్ చూడటం!

నిజానికి ఉత్తరాలు, ఫొటోలు లాంటి అన్ని జ్ఞాపక చిహ్నాలు చించి పారేసి గతాన్ని తుడిచివేశాననుకుంది రాజేశ్వరి.

అయితే తల్లి చనిపోగా కడచూపుకోసం కూతురుతో స్వగ్రామం వెళ్లిన రాజేశ్వరిని చూసి బంధువులు విస్తుపోయారు. ఆమె రావాలని ఎవరూ కోరుకోలేదు. వస్తుందని అనుకోనూ లేదు. ఆమెను ఆదరించకపోగా సూటిపోటి మాటలతో అవమానించారు.

వాళ్ల ప్రవర్తనకు విస్తుపోయిన రాశిని పెరటిలోకి లాక్కుపోయి ఒక ఫొటోఆల్బమ్ ఆమె చేతిలో పెట్టి అసలు విషయం చెప్పిందొక అమ్మాయి.

నిర్ఘాంతపోయిన రాశికి ఇంక అక్కడ ఉండాలనిపించలేదు. అమ్మ పక్కన చేరి వెళ్లిపోదాం అంది రహస్యంగా. బంధువుల వైఖరికి మనస్తాపం చెందిన రాజేశ్వరి కూడా సరే అంది.

తల్లి భౌతికకాయం శ్మశానానికి తరలిపోగానే రాజేశ్వరి, రాశి బయలుదేరారు. ఆటోలో పక్క టౌన్‌కెళ్లి అక్కడ ట్రెయిన్ ఎక్కాలి.

వెయిటింగ్ హాలులో ట్రెయిన్‌కోసం నిరీక్షిస్తున్నప్పుడు హ్యాండ్ బ్యాగ్‌లోని ఫొటో తీసి అమ్మకు చూపించింది రాశి.

ఆ ఫొటో చూస్తూనే ఉలికిపడి అయితే నీకు తెలిసిపోయిందన్న మాట! అంది రాజేశ్వరి నీరసంగా. తర్వాత ఏమీ మాట్లాడలేదు. ట్రెయిన్ వచ్చేవరకూ మౌనంగా రోదిస్తూనే ఉందామె.

⁂

పెద్దకర్మ వరకు ఉంటానని చెప్పి వెళ్లిన భార్య మర్నాడే వచ్చేసినందుకు ఆశ్చర్యపోయినా ఏం జరిగి ఉంటుందో ఊహించుకొని భార్యని వివరాలు అడగలేదు శేఖర్.

రెండురోజులు గాంభీర్యం అయాక మూడోరోజు "అమ్మాయి ఎంసెట్‌కి వెళ్తానంటోంది. మెడిసిన్ చదువుతుందట" భర్తకి చెప్పింది రాజేశ్వరి.

"ఫ్రీ సీట్ దొరకటం చాలా కష్టం. మేనేజ్‌మెంట్ కోటాలో సీటుకి పాతిక లక్షలు పైగా అవుతుంది" అన్నాడాయన నిదానంగా.

"విషయం దానికి వివరించాను. మొండికేస్తోంది."

నిశ్చలంగా ఆమెవైపు ఓ క్షణం చూసి "నీ ఇష్టం" అనేశాడాయన.

నీ కూతురు. నీ ఇష్టం! అనా? నీ కూతురు కాబట్టి ఖర్చు నీదే అనా? ఏమిటి ఆయన ఉద్దేశం?

ఈమధ్య రాశి ఆయన్ని డాడీ అనకుండా "మీ ఆయన"అంటూ ఉండడానికి కారణం ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది రాజేశ్వరికి. గత రెండు రోజులుగా రామ్ కూడా రాశిని అక్కా అని పిలవడం లేదు. పరాయి వ్యక్తిలాగ ప్రవర్తిస్తున్నాడు. రాణి కాస్త నయం. రాశిని అక్కా అనే పిలుస్తోంది. మామూలుగానే అభిమానిస్తోంది.

ఈ పిల్లలకు కూడా ఆ రహస్యం తెలిసిపోయిందా? ఆయన వీళ్లకి చెప్పేశారా?

⁂

రోజూ సాయంకాలం ఆరుగంటలకే కాలేజీనుంచి ఇంటికొచ్చేసే రాశి ఆరోజు ఏడుదాటినా రాలేదని రాజేశ్వరి ఆందోళన పడుతోంటే ఆయనకు చీమకుట్టినట్టయినా లేదు. వచ్చేస్తుందిలే అన్నాడు వీక్లీ చదువుకుంటూ. రాణి రావడం ఆలస్యం అయితే ఆయనింత నిశ్చింతగా ఉండగలరా?

రాత్రి తొమ్మిది గంటలకు ఇల్లు చేరుకుంది రాశి. అప్పటికే అందరి భోజనాలూ అయాయి. రాణి, రామ్ చదువుకుంటున్నారు. ఆయన బెడ్‌రూంకి వెళ్లిపోయారు. కూతురుకోసం ఎదురుచూస్తూ హాలులో కూర్చున్న రాజేశ్వరి ఆమె రాగానే భోజనం వడ్డించి "ఇంత ఆలస్యం అయిందేం?"అని అడిగింది.

"రచయిత శ్రీరాం రాసిన నవలకు బహుమతి వచ్చిందట.

వెయిటింగ్ హాలులో ట్రెయిన్‌కోసం నిరీక్షిస్తున్నప్పుడు హ్యాండ్‌బ్యాగ్‌లోని ఫొటో తీసి అమ్మకు చూపించింది రాశి.
ఆ ఫొటో చూస్తూనే ఉలికిపడి అయితే నీకు తెలిసిపోయిందన్నమాట! అంది రాజేశ్వరి నీరసంగా. తర్వాత ఏమీ మాట్లాడలేదు. ట్రెయిన్ వచ్చేవరకూ మౌనంగా రోదిస్తూనే ఉందామె.



★ స్వర్ణపర్పటి 250మి.గ్రా. రోజుకు రెండు సార్లు, రసపర్పటి 250 మి.గ్రా. రోజుకు రెండుసార్లు తీసుకుంటే కడుపులో గడ్డలు తగ్గుతాయి.

